ChimataMusic.com

# అల్లిబిల్లి అమ్మాయి.. అందచందాలున్నాయి

**చిత్రం: రాజాధిరాజు (1980)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ఆరుద్ర**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

అల్లిబిల్లి అమ్మాయి.. అందచందాలున్నాయి

ఉన్నవన్నీ మెచ్చాను.. వచ్చానులే.. లే..

నాజూకులు.. దాచేసినా..

నే దోచగా రానా?? నా..

అల్లిబిల్లి అమ్మాయి.. అందచందాలున్నాయి

ఉన్నవన్నీ మెచ్చాను.. వచ్చానులే..

**చరణం 1:**

లలన.. తగనా??

వలలో పడనా?? నా.. నా..

నా లలన.. తగనా?? వలలో పడనా??

నీ హంసల నడకల అడుగుల వెంబడి.. చిలకల పలుకుల కిలకిల వింటు..
గిరగిర గిరగిర చుట్టూ తిరిగేనే.. నే

మొన్న నిన్ను చూసాను.. నిన్న కన్ను వేసాను..
నేడు దారి కాచాను.. రేపు చూసుకో‼ కో

## చరణం 2:

హాయ్..మండిపోతుంది.. నా తాపమే..
ఎండిపోతుంది.. నా గొంతుకే..
హా హా హా హా.. ఓ ఓ ఓ ఓ..
మండిపోతుంది నా తాపమే.. ఎండిపోతుంది నా గొంతుకే..
ఈ దాహము నీ మోహమే తీర్చాలిలే రావే.. లే

ఉడుముపట్టు నా పట్టు.. ఊడగొడతా నీ బెట్టు
నాకు తెలుసు నీ గుట్టు.. ఊ కొట్టవే‼

## చరణం 3:

మిడిసి పడకే.. ఒడిసి పడతా.. తా.. తా..
మిడిసి పడకే.. ఒడిసి పడతా.. తా.. తా.. త త

నీ ముందర కాళ్ళకి బంధం వేస్తా.. ముక్కుకి తాడు టక్కున వేస్తా
ఎక్కడికెళితే అక్కడికొస్తానే.. నే

కల్లబొల్లి కోపాల.. కస్సు బుస్సు అనబోకే..
చిర్రు బుర్రు మంటున్న సింగారివే..

**నాజూకులు.. దాచేసినా..**

**నే దోచగా రానా?? నా..**

**అల్లిబిల్లి అమ్మాయి.. అందచందాలున్నాయి**

**ఉన్నవన్నీ మెచ్చాను.. వచ్చానులే..**